# గ్రహాంతర వాసులు ఉన్నారా?

గ్రహాంతర వాసులు (ఏలియన్స్) ఉన్నారా? అను ప్రశ్నకు ఉన్నారనియే సమాధానము చెప్పుచున్నాము. ఎగిరేపళ్ళెములు ఏ విధముగా భూమిమీద కనిపించినవో, గ్రహాంతర వాసులనబడు వారు కూడా ఆ విధముగనే అక్కడక్కడ కనిపించినట్లు కొందరు చెప్పుచుండగా విన్నాము. ఇటువంటి విషయములన్నియూ ఎక్కువగా న్యూస్‌పేపర్లలో వస్తుంటాయి. న్యూస్‌పేపర్లలో వచ్చిన సమాచారమును సేకరించి ఎగిరే పళ్ళెముల విషయమును వ్రాశాము. ఎగిరే పళ్ళెముల విషయములో న్యూస్ పేపర్ల సమాచారము కొంతవరకే ఉండినా, మిగత సమాచారమును మేము చెప్పాము. మీరు ఏ పరిశోధన చేసి చెప్పుచున్నారని మమ్ములను ఎవరైనా అడిగినా, మేము దానికి సమాధానముగా సూపర్ సైన్సును తెలుసుకొంటే ప్రపంచములో మేధావులు, శాస్త్రజ్ఞులు చెప్పలేని విషయములను చెప్పవచ్చు నని కూడా తెలిపాము. ఇప్పుడు కూడా ఏలియన్స్ విషయములో ఫ్లయింగ్ సాసర్స్‌ను గురించి చెప్పిన విధానమునే అనుసరిస్తూ చెప్పుచున్నాము. ఏలియన్స్ అనీ లేక గ్రహాంతరవాసులనీ చెప్పబడు వారు నిజముగా ఉన్నారని మేము కూడా అంటున్నాము. ఇప్పుడు గ్రహాంతర వాసులు ఎవరు? అను విషయమును వివరించుకొని చూద్దాము. గ్రహాంతర వాసులని పేరుపెట్టి ఎవరినైతే అంటున్నామో వారు నిజముగా గ్రహాంతర వాసులు కాదు. భూగోళము మీద కాకుండా వేరే గ్రహము మీద నుండి వచ్చినవారనుకొని, ఏలియన్స్‌ను గ్రహాంతరవాసులని అంటున్నాము. వాస్తవానికి ఏలియన్స్ అనబడువారు ఇతర గ్రహవాసులు కాదు. వారికంటూ ఏ గ్రహమూ ప్రత్యేకముగా లేదు. వారు భూమండలమును ఆశ్రయించుకొనే ఉన్నారు. మనుషుల నివాసముగల భూమి మీదనే ఉన్నారు. కావున గ్రహాంతరవాసులు కాదు. ఒక విధముగా వారిని గృహాంతర వాసులనియే చెప్పాలి.

ఏలియన్స్ అనబడువారు కూడా దేవుని పాలనలో పాత్రకల్గిన వారే. వారు అదృశ్యరూపములో అన్ని చోట్ల ఉన్నారు. ఇప్పుడు మేము చెప్పు విషయము సత్యమని నిరూపణకు వచ్చుటకే అన్నట్లు, వారు అదృశ్యులైనా కొందరికి అక్కడక్కడ కనిపించి మేమున్నాము అని నిరూపించుకొన్నారు. ఇప్పటికి పదిరోజుల క్రితము నల్గొండ జిల్లాలో ఒక యువకుడు రాత్రిపూట బహిర్భూమికి పోయినపుడు అతనికి వీధిలైట్ల వెలుగులో ఒక చెట్టు చాటునుండి తల ఆకారము కనిపించింది. దాదాపు 15 అడుగుల ఎత్తున్న చెట్టుకొమ్మల చాటునుండి ప్రక్కకు తొంగి చూచినట్లు కనిపించిన ఆకారమును గమనించిన ఆ యువకుడు, ధైర్యముగా తన సెల్‌ఫోన్‌లో ఆ దృశ్యమును వీడియో రికార్డింగ్ చేశాడు. ఆ దృశ్యమును టీవీ ఛానల్స్‌లో కూడా ప్రసారము చేశారు. న్యూస్ పేపర్లలో కూడా ఆ విషయము వచ్చింది. సెల్‌ఫోన్‌లో తీసిన దృశ్యములను చూస్తే దాదాపు చెట్టంత ఎత్తువుండిన ఆకారము, తన చేతులు నడుము వరకు చెట్టు చాటునుండి బయటికి వచ్చి కనిపించినట్లు తెలియుచున్నది. అదొక నీడ దృశ్యమువలె ఉంటూ కనిపిస్తున్నా పూర్తి స్పష్టతలేదు. అది పూర్తి స్థూల శరీరమువలె కాకుండా అదృశ్యరూపములోవుండి, నీటిమీద ఛాయలాగ ఉన్నట్లు కనిపించింది. ఎలా కనిపించినా, ఎవరు చూచినా చూడకపోయినా ఏలియన్స్ అనువారు ఉన్నారు.

ఏలియన్స్ భూలోకవాసులే అయినా ఆ విషయము ప్రజలకు తెలియకపోవడము వలన వారిని గ్రహాంతరవాసులన్నారు. ఏలియన్స్ గ్రహాంతరవాసులు కాదు భూలోక నివాసులే అని చెప్పుచున్నాము. భూలోకములో వారు దేవుని పాలనయందు పాత్రధారులుగా ఉన్నారు. దీనినిబట్టి జీవరాసులను పాలించు వారిలో ఏలియన్స్ కూడ ఒక కార్యమును నిర్వర్తించుచున్నారని తెలియుచున్నది. మా శోధనలో మాకు ఏలియన్స్ గురించి తెలిసిన విషయము ఏమనగా! ఏలియన్స్ క్యాన్సర్ కణాలను మోసుకొని పోవు వాహనకారులుగా ఉన్నారు. వారు ప్రత్యేకముగా క్యాన్సర్ కణాలను

వారియందు స్టోర్ చేసుకొని ఉన్నారు. ఏలియన్స్ కనిపించని అదృశ్యరూపులే అయినప్పటికీ వారు ఎక్కడో ఒకచోట, ఎవరికో ఒకరికి కనిపించారు. ప్రత్యేకముగా క్యాన్సర్ కణాలను వారి శరీరములో నింపుకొని ఎక్కడికి అవసరమైతే అక్కడికి పోవుచుందురు. పోయిన జన్మలో ప్రత్యేకమైన పాపము చేసుకొన్న వారి శరీరములోనికి క్యాన్సర్ కణాలను చేర్చడమే ఏలియన్స్‌కు ముఖ్యమైన పనిగా ఉంది. మానవుని ప్రతి కర్మ, సూర్యచంద్రాది ద్వాదశ గ్రహముల చేతిలో ఉండును. గ్రహములు ఆ కర్మను తమ ఆధీనములో పనిచేయు అనేక గ్రహములకు, ఉపగ్రహములకు, భూతములకు, ఉపభూతములకు ఇచ్చి వారిచేత ప్రజలు పాపపుణ్యములను అనుభ వించునట్లు చేయుచుందురు. దైవ పాలనలోని సూర్యచంద్రాది గ్రహముల క్రింద పని చేయు వారిలో ఏలియన్స్ కూడా ఉన్నారు. ఏలియన్స్ అనువారు మనుషులు చేసుకొన్న పాపమునుబట్టి క్యాన్సర్ రోగమును అనుభవించ వలసిన వారికి, తమవద్దనున్న క్యాన్సర్ కణాలను అంటించుచుందురు. ఒక మనిషికి క్యాన్సర్ వచ్చిందంటే అది ఏలియన్స్‌నుండే వచ్చిందని ఖచ్చితముగా చెప్పవచ్చును. అంత ఖచ్చితముగా చెప్పుటకు కారణము ప్రపంచములో క్యాన్సర్ కణములు ఏలియన్స్ వద్ద తప్ప ఎవరివద్దా లేవు.

మనిషిగా పుట్టినవాడు ఒక రకము కాకుండా అనేక రకముల పాపమును చేసివుంటాడు కదా! అటువంటపుడు ఏ రకమైన పాపము చేసినవారికి క్యాన్సర్ రోగము వచ్చుననీ, ఏ పాపమున్న వానికి ఏలియన్స్ క్యాన్సర్ కణాలను ఇస్తారనీ ఇక్కడ కొందరు అడుగవచ్చును. ఆ ప్రశ్నకు జవాబును ఏలియన్స్‌నే అడిగితే వారిలా చెప్పగలరు. వారి మనో భావమును తెలుసుకోగల్గితే తెలియబడు విషయము మేము చెప్పుచున్నాము. భూమిమీద ఎవరైనా కానీ కొంత అధికారము కల్గినవాడు, ఎదుటి మనిషి తప్పు చేయలేదని తెలిసీ, తన అధికారముచేత పాపము వస్తుందనే ధ్యాసగానీ, పాపము యొక్క భయముగానీ లేనివాడై, ఒక నిర్ధోషిని దోషిగా చూపించినా, లేక నిర్ధోషిని దోషిగా వర్ణించినా, అటువంటి వానికి వచ్చు ప్రత్యేకమైన పాపమును అనుభవింపజేయుటకు, కుజగ్రహము యొక్క అనుమతితో ఏలియన్స్ క్యాన్సర్ కణములను వానికి చేర్చుచున్నారు. తనకున్న అధికారము చేత తనకు చేతనగునని, ఒక నిర్ధోషిని దోషిగా ఆరోపిస్తే, ఆ ఆరోపణ ఫలితముగా వచ్చు పాపము ఆ అధికారిలో తెలియకుండానే చేరిపోవుచున్నది. ఆ పాపము ద్వాదశ గ్రహములైన సూర్యచంద్రాది గ్రహములలో కుజగ్రహము యొక్క విభాగములో చేరిపోవును. తర్వాత జన్మలో కుజగ్రహము ఆ పాపమును అనుభవింపజేయుటకు, దేవుని పాలనలోని ఏలియన్స్‌కు అనుమతిచ్చును. కుజగ్రహము తన ఆధీనములోని పాపమును గురించి, ఆ పాపఫలితము క్యాన్సర్ రోగమేనని తెలుపగా, కుజగ్రహ ఆదేశమును తీసుకొన్న ఏలియన్స్ తమ శరీరములో నిలువయున్న క్యాన్సర్ కణాలను, గత జన్మలో అధికారిగా వుండి తప్పుడు ఆరోపణ చేసిన వానికి చేర్చడము వలన, వానికి అప్పటి నుండి క్యాన్సర్ ప్రారంభమగును. ఈ విధముగా ఒక్క క్యాన్సర్ రోగమును వ్యాపింపజేయు నిమిత్తమే ఏలియన్స్ ఉన్నాయని తెల్పుచున్నాము. ఫ్లయింగ్ సాసర్స్ కూడా జీవచైతన్యమున్న గ్రహములేగానీ వేరుకాదనీ, అవి కూడా మానవుడు సంపాదించుకొన్న ఒకరకమైన పాపమును అనుభవింపజేయుటకే ఉన్నవని కూడా తెలుసుకొన్నాము.

అధికారముండినపుడు తప్పు చేయకున్ననూ, మంచివానిని కూడా నేరస్థునిగా, ముద్దాయిగా చిత్రించి చూపడము మిగత శాఖలలోని అధికారులకంటే ఎక్కువగ పోలీస్‌శాఖలోని ఇన్‌స్పెక్టర్లకు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు మరి కొంతమందికి మాత్రమే ఉంటుంది. అందువలన వారు ఏమాత్రము పాపభీతి లేకుండా చేసుకొన్న పాపము, తర్వాత జన్మలో క్యాన్సర్ రోగమై పీడించునని తెలియుచున్నది. ఇప్పుడు ప్రస్తుత కాలములో క్యాన్సర్ రోగము గలవారందరు పోయిన జన్మలో అధికారమదము తలకెక్కి, ఎదుటివాడు తప్పుచేయలేదని తెలిసినప్పటికీ మంచి వానిని కూడా నేరస్థునిగా, ముద్దాయిగా, చెడ్డవానిగా

చిత్రించినవారైవుందురని అర్థమగుచున్నది.  క్యాన్సర్ రోగము ఎందుకు వస్తుందో ఇప్పుడు తెలిసింది కదా!  ఇప్పుడైనా పాపము రాబోవు జన్మలో భయంకరమైన శిక్షవేస్తుందని తెలిసి,  తమ అధికారమును దుర్వినియోగము చేసుకోకుండా, పాపమును మూట కట్టుకోకుండా ఉండవలెనని,  ఇప్పుడు అధికారులుగానున్న వారికి తెల్పుచున్నాము.  ఇప్పటికీ పాపమంటే భయము లేని వారిని కనిపించని ఎన్నో గ్రహములు, అనేక విధముల బాధించుటకు పీడించుటకు సన్నద్ధమై ఉన్నాయి. అవి పంచ మహాభూతముల నుండి, ద్వాదశ గ్రహములనుండి ఆజ్ఞ పొందినవై  భూకంపములనూ, సునామీలను సృష్టించి బాధించగలవు.  అందువలన ఇప్పటికైనా దైవజ్ఞానము కల్గి, పాపమునుండి బయటపడు మార్గమును తెలుసుకొందాము.